నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
సూర్య
www.suryaa.com
అమరావతి
సోమవారం 2 డిసెంబర్ 2024 పేజీలు 8

# సదుపాయాలను కల్పించండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారము ఉదయం తన పర్యటనలో భాగంగా సాంబమూర్తి రోడ్, భగత్ సింగ్ రోడ్, జి ఎస్ రాజు రోడ్, పాతపాడు, నూజివీడు రోడ్, సింగ్ నగర్ కండ్రిక ప్రాంతాలు తిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించి, 2

# బియ్యం స్మగ్లింగ్‌కు డెన్‌గా కాకినాడ పోర్టును మార్చారు

- బియ్యం దందా కోసం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద నెట్ వర్క్
- అరబిందో కోసం కాకినాడ సీ పోర్టులో 41.12 శాతం వాటా
- జి.ఎం.ఆర్. నుంచి కాకినాడ ఎస్.ఈ.జడ్ లాక్కున్నారు
- బియ్యం స్మగ్లింగ్ కోసం దేశ భద్రతనూ రిస్క్ లో పెట్టారు
- మాఫియా వెనుక ఎలాంటి శక్తులు ఉన్నా వదిలిపెట్టం
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ :** 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లపాటు బియ్యం మాఫియా రెచ్చిపోయిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ ఓ హోటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తమ స్వలాభం కోసం దేశ భద్రతను పణంగా పెట్టిందన్నారు. తమ స్వలాభం కోసం దేశ భద్రతను పణంగా పెట్టింది. కాకినాడ పోర్టుకు చెడ్డపేరు తీసుకురావడంతోపాటు దానిని స్మగ్లింగ్ డెన్ గా మార్చేసింది. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒక పెద్ద నెట్ వర్క్ ఏర్పాటు చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టింది. కాకినాడ సీపోర్టు యాజమాన్యాన్ని అరబిందో కోసం బెదిరించి 41.12శాతం వాటాను రాయించుకున్నారు. గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో ఒక్క కాకినాడ పోర్టు నుంచే రూ. 48,537 కోట్లు విలువ చేసే బియ్యం ఎగుమతి అయ్యిందంటే బియ్యం మాఫియా ఏ విధంగా చెలరేగిపోయిందో ప్రజలు అర్థం చేసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రేషన్ బియ్యం మాఫియా జగన్ హయాంలో రెచ్చిపోయిందని స్పష్టం చేశారు. జగన్ పోర్టును తన ఆధీనంలోకి మిగతా 2లో

# కరెన్సీలో దేశీ చరిత్ర, సంస్కృతి దాగి ఉంది

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా
- ముగిసిన ఇంటర్నేషనల్ కాయిన్ ఎక్సిబిషన్
- హాజరైన కలెక్టర్ లక్ష్మి షా, గుంటూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, సీఐడీఎస్పీ చక్రవర్తి




**విజయవాడ డిసెంబర్ 1, మేజర్ న్యూస్ :** శ్రీధర్ సిసిఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కరెన్సీ అండ్ కాయిన్స్ ఎక్స్పోర్ట్ 2024 కార్యక్రమంలో • మిగతా 2లో

# ఆధ్యాత్మిక సేవలో ఆజాద్, సౌజన్య దంపతుల సేవలు చిరస్మరణీయం

**ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు కలిగివున్న ప్రముఖ సేవకులు, జీడిమెట్ల సావిత్రో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ యజమాని పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్ 56వ జన్మదినం సందర్భంగా హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 7 గంటలకు భక్తుల కోలాహలం మధ్య ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, రిటైర్డ్ పోలీస్ ఎస్.పి. గూడూరి వెంకట సత్యనారాయణ మూర్తి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ 7



పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్‌తో ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు

# ట్రాఫిక్ సమస్యలు తలెత్తకూడదు

**పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పీ సతీష్ కుమార్ : పలు ప్రాంతాల్లో పరిశీలించిన ఎస్పీ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరంలో ట్రాఫిక్ డైవర్సన్స్ పరిశీలన కోసం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదివారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులకు పలు సూచనలు చేశారు. నూతన సంవత్సరంలో గుంటూరు నగరంలోని అన్ని ట్రాఫిక్ సిగ్నళ్ళు పని చేసే విధంగా కృషి చేయాలని ట్రాఫిక్ సిగ్నళ్ళ సాంకేతిక బృందాన్ని ఆయన ఆదేశించారు. గుంటూరు నగరంలో గత కొద్దిరోజుల నుండి డొంక రోడ్డు వద్ద గల మూడు వంతెనల రైల్వే అండర్ పాస్ మరమ్మత్తులు చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంజీవయ్య నగర్, నెహ్రూ నగర్ రైల్వే గేట్ల వైపునకు ట్రాఫిక్ పోలీసులు.డైవర్షన్ ఏర్పాటు చేశారు. మూడు వంతులు వద్ద జరుగుతున్న మరమ్మత్తులు పనులను పరిశీలించి వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలు పడుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేయాలని రైల్వే కాంట్రాక్టర్లను ఎస్పీ ఆదేశించారు. మిగతా 2లో...





# పోలి స్వర్గం

## అత్తా కోడళ్ల కథ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీకమాసం చివరికి రాగానే గుర్తుకువచ్చే కథ 'పోలిస్వర్గం'. ఇంతకీ ఎవరీ పోలి? ఆమె వెనుక ఉన్న కథ ఏంటి? దానిని తల్చుకుంటూ సాగే ఆచారం ఏమిటి? అంటే ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. పోలిస్వర్గం అచ్చతెలుగింటి మహిళ కథ. 7

(మొదటిపేజీ తరువాయి)

## సదుపాయాలను కల్పించండి

అధికారులను ఆదేశించారు. 64వ డివిజన్లో నివసిస్తున్న ప్రజలకు సదుపాయాలన్నీ కల్పించాలని, తాగునీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా శుద్ధమైన తాగునీటి సరఫరా చేయాలని, ప్రతిరోజూ తాగునీటి నమూనాలను పరీక్షిస్తున్నప్పటికీ పూర్తి నిర్ధారణ ఖచ్చితంగా చేసుకోవాలని, తాగునీటి పైపులైనులు డ్రైనులో కలవకుండా చూసుకోవాలని, అక్కడ ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలను పూర్తి చేసి తనకు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు, ఖాళీ స్థలాలలో పార్కులను అభివృద్ధి చేయాలని, పాయికాపురం చెరువును అభివృద్ధి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపర్డెంట్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ, ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ సమస్యలు తలెత్తకూడదు

ఈ ట్రాఫిక్ డైవర్షన్స్ వలన ప్రజలు ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? సంజీవయ్య నగర్ - నెహ్రూ నగర్ రైల్వే గేట్ల వద్ద వాహనాల రాకపోకలు సమయంలో ఏవైనా ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయా? అని ఆరా తీసి, ట్రాఫిక్‌ను సరళీకృత. తరంలో వెళ్ళడానికి తీసుకోవలసిన చర్యల గురించి ట్రాఫిక్ అధికారులకు ఎస్పీ సతీష్ కుమార్ పలు సూచనలు చేశారు. లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం రద్దీగా ఉండే పూలకొట్ల బజారు నందు పర్యటించి, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రోడ్లపై వాహనాలను నిలుపుకుండా ట్రాఫిక్ పోలీస్ తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీసి, వాహనాల పార్కింగ్ సంబంధించి వారికి పలు సూచనలు చేశారు. ఎం టి ఆర్ సెంటర్(రమేష్ హాస్పిటల్ రింగ్) వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సిగ్నల్స్ పనితీరును, అక్కడ అమర్చిన సమయాల నిడివిని పరిశీలించారు. ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఒక్కసారి సమయాల నిడివి గురించి సమీక్ష చేయాలని సూచించారు. నూతన సంవత్సరానికి గుంటూరు నగరంలో ఉన్న అన్ని ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయాలని అందుకు అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ట్రాఫిక్ సిగ్నల్స్ సాంకేతిక బృందానికి ఆదేశాలు జారిచేశారు. ఈ పర్యటనలో ఎస్పీ తో పాటు ఎస్బి డీఎస్పీ సీతారామయ్య, ట్రాఫిక్ డిఎస్పి రమేష్ , ఈస్ట్ డిఎస్పి అజీజ్ వెస్ట్ డీఎస్పీ జయరాం ప్రసాద్, ట్రాఫిక్ సీఐలు అశోక్ కుమార్, సింగయ్య కొత్తపేట సిఐ వీరయ్య చౌదరి, అరండల్ పేట వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

### వినుకొండలో బ్రాహ్మణ భవన నిర్మాణానికి సహకారం



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండలో త్వరలోనే బ్రాహ్మణ భవన నిర్మాణం సాకారం చేస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అదే సమయంలో బ్రాహ్మణ పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించే విషయంలో తనవంతు సాయం కూడా అందిస్తానని ఆయన ప్రకటించారు. వినుకొండ శ్రీనివాస నగర్ వెంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో ఆదివారం బ్రాహ్మణ కార్తిక వనసమారాధన మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. వారిద్దరిని బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ బ్రాహ్మణుల కార్తిక వనసమారాధన మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. వినుకొండ నుంచి 3వసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని, ఈ ప్రాంత అభివృద్ధి ఆకాంక్షలు నెరవేర్చేలా ముందుకు సాగుతానన్నారు. రామలింగేస్వరస్వామి గుడి నిర్మాణం, మెట్లమార్గం పూర్తి, వినుకొండ పట్టణం అభివృద్ధికి ప్రజలూ సహకరించాలని కోరారు. తితిదే కల్యాణ మండపం, ఎన్నెస్పీ స్థలంలో క్రికెట్ మైదానం, పార్కు నిర్మాణంతో పాటు అపరికర్మల సత్రం నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. బ్రాహ్మణ భవన నిర్మాణం కోసం సీఎం చంద్రబాబుతో మాట్లాడి నిధులు తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నానన్నారు. బ్రాహ్మణుల్లో ఆర్థికంగా స్థిరపడినవారు మిగిలిన వారికి అండగా ఉండాలని కోరారు. బ్రాహ్మణ సంఘం తరపు న విద్యా ర్థుల ఉపకార వేతనాల కోసం రూ.5 లక్షలకు తక్కువ కాకుండా వసూలు చేస్తే తాను ఇచ్చే రూ.50 వేలతో కలిపి పేద పిల్లలకు సహాయం అందిద్దామని పిలుపునిచ్చారు. ఇల్లు లేని బ్రాహ్మణులకు వారి విజ్ఞప్తి మేరకే టిడ్కో ఇళ్లు అందేలా చర్యలు చేపడతామన్నారు. వారికి భవిష్యత్తులోనూ తన అండదండలు, సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఇంకా ఈ కార్యక్రమంలో మారుతి వరప్రసాద్ రావు, శివశక్తి మేనేజర్ జీవీ రమణ రావు, పీవీ సురేష్ బాబు, గాలి శ్రీనివాసరావు, భాగవతుల రవికుమార్ తదితరులు ఉన్నారు.

# బియ్యం స్మగ్లింగ్‌కు డెన్‌గా కాకినాడ పోర్టును మార్చారు

(మొదటిపేజీ తరువాయి)



ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. ఎలా బెదిరించి, భయపెట్టి అరబిందోకు పార్టనర్ షిప్ కట్టపెట్టారో ప్రజలకు తెలపాలన్నారు. ఈ రేషన్ మాఫియాను అరికట్టే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సముద్రం లోపలకి వెళ్లారంటే అది ప్రజల కోసమేననీ, పేదల బియ్యం కాపాడాలనే తపనతో మేము పని చేస్తున్నామని వివరించారు. దళారుల వ్యవస్థను కూడా పూర్తిగా అరికడతామని తెలిపారు. ఈ ప్రక్షాళనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం అందిస్తున్నారు. రాష్ట్రంలో రేషన్ అక్రమాలు అరి కట్టేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. బియ్యం మాఫియా వెనుక ఎంత పెద్ద శక్తులు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. మాఫియాను పూర్తిగా అరికడతామని తెలియ చేశారు. ఆదివారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడారు.. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత, నేను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలి రోజు నుంచే దాడులు మొదలుపెట్టాం. మొదట నా సొంత నియోజకవర్గం తెనాలిలోని పౌరసరఫరాల శాఖ గోదాంలో తనిఖీలు చేశాం. అనంతరం విజయవాడలోని గొల్లపూడి గోదాంలో తనిఖీలు నిర్వహించాం. రెండు చోట్ల చాలా అవకతకవలు గుర్తించాం. సమస్యను లోతుగా అధ్యయనం చేయాలని చాలా కసరత్తు చేశాం. ఈ ఏడాది జూన్ 28న కాకినాడలోని 13 గోదాముల్లో తనిఖీలు చేసి... 51,427 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశాం. అందులో పరీక్షల తరువాత 25,386 మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యంగా నిర్ధారణ అయ్యింది. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ నియమించి రేషన్ మాఫియాతో సంబంధం ఉన్నా 13 కంపెనీలపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం. కేసులు నమోదైన 13 కంపెనీలు హైకోర్టును ఆశ్రయించి బియ్యం రిలీజ్ చేయాలని కోరాయి. కోర్టు ఆదేశాల మేరకు నాన్ పీడీఎస్ రైస్ ను ముందుగా రిలీజ్ చేశారు. అనంతరం రూ.84 కోట్ల బ్యాంకు గ్యారెంటీలతో పీడీఎస్ రైస్ ను రిలీజ్ చేశారు.

**రాష్ట్రవ్యాప్తంగా పెద్ద నెట్వర్క్ ఏర్పాటు చేశారు**

రాష్ట్రంలో 29 వేల రేషన్ డిపోలు ఉన్నాయి. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు వినియోగదారులకు సరుకును సక్రమంగా అందించేవి. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఈ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు. వారి స్వలాభం కోసం రాష్ట్ర ఖజానా నుంచి రూ.1600 కోట్లు ఖర్చు చేసి రేషన్ డోర్ డెలివరీ పేరిట 9,360 వ్యాన్లు కొనుగోలు చేశారు. ఈ వ్యాన్ల ద్వారా ఒక పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసి రేషన్ బియ్యం స్మగ్లింగ్ మొదలుపెట్టారు. రాష్ట్రంలో 1.48 కోట్ల మందికి ప్రతి నెల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ అందిస్తున్నాయి. ఇందుకోసం రూ.12,800కోట్లు ఖర్చు చేస్తోంది. కిలో బియ్యానికి ప్రభుత్వానికి రూ.43.40ఖర్చు అవుతుంటే... వాటిని రూ.10చొప్పున కార్డుదారుల నుంచి ఈ మాఫియా కొనుగోలు చేసి కాకినాడ పోర్టుకు తరలిస్తున్నారు. ఒక గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ఇటు చిత్తూరు నుంచి అటు శ్రీకాకుళం నుంచి కాకినాడ పోర్టుకు రేషన్ బియ్యం తరలించి కోట్ల ప్రజాధనం కొల్లగొట్టింది.

**ఒక్క కాకినాడ పోర్టు నుంచే 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం**

కాకినాడ పోర్టు మీదే కూటమి ప్రభుత్వం ఎందుకు దృష్టిపెట్టింది అని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. దానికి కారణం ఉంది. గత ఐదేళ్లలో కాకినాడ పోర్టులోకి ఎవరినీ అనుమతించలేదు. సామాన్యుల సంగతి పక్కనపెడితే జర్నలిస్టులనూ లోపలికి అనుమతించలేదు. అక్కడ ఏం జరుగుతుందో బాహ్య ప్రపంచానికి తెలియకుండా జాగ్రత్తపడ్డారు. పకడ్బందీగా వ్యూహం రచించి ఆఫ్రికా దేశాలకు బియ్యం ఎగుమతులు చేసి కోట్లు కూడబెట్టారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఏ పోర్టులో జరగని విధంగా కాకినాడ పోర్టులో బియ్యం ఎగుమతి జరిగింది. మన రాష్ట్రంలో గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో గంగవరం పోర్టు నుంచి 2,20,289 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టు నుంచి 23,51,218 మెట్రిక్ టన్నులు, విశాఖపట్నం పోర్టు నుంచి 38,02,000 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగితే... ఒక్క కాకినాడ పోర్టు నుంచే 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతులు జరిగాయి. ఒక్క కాకినాడ పోర్టు నుంచి ఎగుమతి జరిగిన బియ్యం విలువే రూ. 48,537 కోట్లు అంటే బియ్యం మాఫియా ఏ విధంగా రెచ్చిపోయిందో అర్థం చేసుకొవచ్చు.

**అరబిందో కంపెనీకి అసలు బాస్ ఎవరూ..?**

గత పాలకులు బియ్యం దందా కోసం దేశభద్రతను సైతం పణంగా పెట్టారు. కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ కంపెనీ నుంచి అరబిందో రియాల్టికి 41.12 శాతం వాటా ట్రాన్స్ ఫర్ అయ్యింది. అది ఎలా జరిగిందో ప్రజలకు తెలియాలి..? కార్పొరేట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కె.వి.రావు, ఆయన కుటుంబాన్ని బెదిరించి 41.12 శాతం వాటా రాయించుకున్నారు. జీఎంఆర్ నుంచి ఎస్ఈజెడ్ లాక్కున్నారు. అరబిందో రియాల్టి కంపెనీకి అసలైన బాస్ ఎవరో ప్రజలకు తెలియాలి. గతంలో కూడా బియ్యం ఎగుమతులు ఈ పోర్టు నుంచి జరిగాయి. కానీ ఈ స్థాయిలో ఎప్పుడు జరగలేదు. అరంబిందో కంపెనీ పోర్టు టేకోవర్ చేసిన తరువాత ఊహించని తీరిలో 1,31,18,346 మెట్రిక్ టన్నులు బియ్యం ఎగుమతి చేశారంటే ఏ మేరకు దందా జరిగిందో ప్రజలు అర్థం చేసుకోవాలి.

**పవన్ కళ్యాణ్ మాటల్లో తప్పేముంది..?**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ వచ్చి వెళ్లిన తరువాత వైసీపీ నాయకులు చాలా హడావుడి చేశారు? కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఇంకా చాలా మంది మీడియాతో మాట్లాడారు. వాళ్లందరికీ మేము ఒక్కటే అడుగుతున్నాం. పవన్ కళ్యాణ్ గచేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది..? ఇక్కడ నుంచి గంజాయ్ స్మగ్లింగ్ జరగలేదని చెప్పగలమా..? వెపన్స్ రాలేదని చెప్పగలమా..? కాకినాడ పోర్టు 2,200 ఎకరాల్లో ఉంటే కేవలం 20 మంది పోలీసులు మాత్రమే భద్రత విధుల్లో ఉన్నారు. షిఫ్ట్ కు కేవలం 6 గురు మాత్రమే విధుల్లో ఉంటున్నారు. ఏదైనా పొరపాటు జరిగితే బాధ్యత ఎవరిది..? కాకినాడ పోర్టుకు చెడ్డపేరు తీసుకొచ్చింది ఎవరూ..? దానిని స్మగ్లింగ్ కు డెన్ గా మార్చింది ఎవరూ..? మానస కంపెనీకి పోర్టులో 7 ఎకరాల భూమిని కేటాయించిది ఎవరూ..? పోలీస్, రెవెన్యూ, పన్నులు, రవాణా శాఖలను దుర్వినియోగం చేసింది ఎవరూ..? అనేది ప్రజలకు తెలియాలి.

**జగన్ సమాధానం చెప్పాలి**

కూటమి ప్రభుత్వం ఏనాడు ఒక వ్యక్తిపైనో, కుటుంబంపైనో కక్ష సాధింపుకు పాల్పడలేదు. వ్యవస్థలో పాతుకుపోయిన కుళ్లును ప్రక్షాళన చేయడానికి ప్రయత్నం చేస్తోంది. పేదలకు అందాల్సిన బియ్యాన్ని ఒక పెద్ద నెట్ వర్క్ ఏర్పాటు చేసి కొల్లగొడుతున్నారు. ఉపాధి కల్పించే రైస్ మిల్లులను గుప్పెట్లో పెట్టుకున్నారు. కాకినాడ సీ పోర్టును చేతుల్లోకి తీసుకున్నారు. ప్రజాధనం దళారుల చేతుల్లోకి వెళ్తున్నప్పుడు అరికట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. బియ్యం మాఫియాను రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. వాస్తవాలు తెలుసుకునేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన ప్రయత్నం చాలా గొప్పది. కాకినాడ పోర్టుపై వస్తున్న ప్రశ్నలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ జవాబు చెప్పాలి" అని మంత్రి నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో శాసన మండలి సభ్యులు పి. హరిప్రసాద్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ డా.పాకనాటి గౌతమ్ రాజ్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్ పాల్గొన్నారు.

# కరెన్సీలో దేశీ చరిత్ర, సంస్కృతి దాగి ఉంది

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా చివరి రోజు ఆదివారం ఇంటర్నేషనల్ కాయిన్ కరెన్సీ ప్రదర్శనను సందర్శించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా మాట్లాడుతూ ప్రతి కరెన్సీ నాణేలో, నోట్ లో దేశ చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించబడిందన్నారు. వారసత్వ సంపద పట్లయువత ఆసక్తి కనబరిచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ వారసత్వ సంపదను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని సూచించారు. గుంటూరు మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ నాణేలు, కరెన్సీలు సేకరించడం కేవలం హాబీగా కాకుండా జ్ఞానం పెంపొందించే విద్య అనికొనియాడారు.ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా ప్రజలలో చరిత్రపట్ల అవగాహన పెరుగుతుందని ప్రశంసించారు. సిఐడిఎస్పి కె చక్రవరి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఈ సంపదను సంరక్షించడంలో అందరి పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు.తానా పూర్వ అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ కరెన్సీ ఎక్సిబిషన్ ఒక అద్భుతం,అసమాన్యమని ఇలాంటి ప్రదర్శనను రాష్ట్రంలోనే కాక దేశ రాజధాని లో కూడా నిర్వహించేందుకు తన వంతు సహకరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో తానా సభ్యులు జిల్లెలు మూడి వెంకట్, తానా మాజీ సెక్రెటరీ కొల్లా అశోక్, ప్రముఖ వాస్తు సిద్ధాంతి గోటూరి పాములు సందర్శించారు.అనంతరం నిర్వాహకులు సిసిఈ శ్రీధర్ అతిథులను సత్కరించారు.

**అతిథులు అభినందించిన ప్రదర్శనలు**

ఆంటిగ్వా, బార్బుడా దేశం 1990లలో బంగారం, వెండి పదార్థాలతో ప్రత్యేక తయారు చేసిన నోట్లను విడుదల చేసింది. ఈ నోట్లు వీక్షకులను ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆదేశపు .జాతీయ చిహ్నాలు సాంస్కృతిక చిత్రాలతో అందంగా రూపుదిద్దుకున్న వీటిని సెల్ ఫోన్ లలో క్లిక్ అనిపించి భద్రపరుచుకున్నారు ప్రెసిడెన్సీ ( బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వాళ్ళు ) ముద్రించిన రూకలు, డబ్బు, వరహాలు,తెలుగు లిపిలో ముద్రించబడ్డాయి. ఒక వరహా అంటే మూడున్నర రూపాయలు, 42 రోకలు ఒక వరాహ గా చెలామణి అయినట్టి గోల్డెన్, సిల్వర్ కాయిన్స్, కాపర్ కాయిన్స్ ప్రదర్శనలు ఉంచారు.

హైదరాబాద్ నిజాం నాటి సిల్వర్ కాయిన్స్, పేపర్ కరెన్సీ, 1556-1858 వరకు మొగల్ పరిపాలనలో అక్బర్, జహంగీరు, షాజాహాన్, ఔరాంగజేబు కాలం నాటి సిల్వర్ కాయిన్స్, కనువిందు చేశాయి. ఇండోర్, కొచ్చి స్టేట్ కాయిన్స్, ఆకర్షనీయంగా నిలిచాయి. భారతదేశానికి స్వతంత్రం రాకముందు బర్మా దేశంలో రూపాయిగా చలామణి అయిన జపాన్ దేశం ముద్రించిన నోట్లు అథితులను ఆకట్టుకున్నాయి. మూడవరోజు 15,000 మంది వీక్షించారు.మూడు రోజులపాటు దాదాపుగా 37వేల మంది సందర్శకులు ఈ ఎగ్జిబిషన్ కు తరలివచ్చారు. ఆదివారం సాయంత్రం 8 గంటల వరకు భారీ రద్దీగా సాగింది.

# వీడియో వక్తృత్వ పోటీల బహుమతి ప్రధానం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నవంబర్ నెలలో విద్యార్థి వికాస వాహిని మా గ్రంథాలయం అనే శీర్షికతో నిర్వహించిన వీడియో ఒకతృత్వ పోటీల విజేతలకు ఈరోజు ఠాగూర్ గ్రంథాలయంలో బహుమతులు అందజేయడమైనది. ఇతర ప్రాంతాల విద్యార్థులకు నగదు బహుమతులు ప్రశంసా పత్రాలు పోస్టు ద్వారా పంపించడమైనది. విజయవాడ పరిసర ప్రాంత విద్యార్థులకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పర పెద్దల సమక్షంలో ఠాగూర్ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయడమైనది. ఈ ప్రధానోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా వాకర్స్ అసోసియేషన్ గవర్నర్, అడిషనల్ గవర్నమెంట్ లీడర్ చిన్నం రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసినారు. ఈ వీడియో వక్తృత్వ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థిని విద్యార్థులు ఇటువంటి పోటీలలో పాల్గొని వారి యొక్క మేధాశక్తిని నైపుణ్యతను అభివృద్ధి చేసుకున్నచో భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలబడతారని సమాజానికి మంచి చేసే పౌరులుగా తయారవుతారన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించుచున్న విద్యార్థి వికాస వాహిని సంస్థ అధ్యక్షులు వి.కేశవరావుని ప్రత్యేకంగా అభినందించినారు. విద్యార్థి వికాస వాహిని అధ్యక్షులు వి.కేశవరావు మాట్లాడుతూ నేటి బాలబాలికలు గంధాలయాలను తరచుగా సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులలో గల నైపుణ్యాన్ని మెరుగుపరచుకొంటారని ఇటువంటి



కార్యక్రమాలను గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్నామని ఈ పోటీల్లో పాల్గొన్న అభ్యర్థుల అందర్నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్ట్స్ సొసైటీ కార్యదర్శి పావులూరి చిదంబేశ్వరరావు, విజయవాడ లైన్స్ క్లబ్ జోనల్ సెక్రెటరీ మహమ్మద్ ఇస్మాయిల్, గ్రంథాలయ అధికారిని కే రమాదేవి సిబ్బంది కే.రాంబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠకులు పాల్గొన్నారు.

## నరసింహమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను డిసెంబర్ 1 మేజర్ న్యూస్:** మండలంలోని కృత్తివెన్ను గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు నామాల నాగేశ్వరావు కుమారుడు నరసింహమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం పెద్దకర్మ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నరసింహమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాగిత మాట్లాడుతు స్నేహశీలి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి నరసింహమూర్తి అని కొనియాడారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, నాయకులు కానుమల్లి నాగ శ్రీనివాస్, నడకుదుటి ఆంజనేయులు, వలవల తాతాజీ, చేకూరి వెంకట్రావు, అధికారి శ్రీనివాస్, యాదవ్ రెడ్డి కొండ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ ఘంటసాల జయంతి వేడుకలు



**పామర్రు డిసెంబర్ 1 మేజర్ న్యూస్:** పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతిని పురస్కరించుకొని పమిడిముక్కల మండలం మంటాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కళాపీఠం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొని గాయకులకు, కళాకారులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కళాకారులు, గాయకులు 102 పాటలతో స్వరాభిషేకం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే కుమార్ రాజా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు, జనసేన పార్టీకి చెందిన నాయకులు, కళాకారులు, గాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 6న పాపారావు ఆత్మీయ అభినందన సభ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా చిలకలపూడి పాపారావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈనెల 6వ తేదీ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆరో వార్డులో గల గర్ల్స్ హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు రేపల్లె ఇసుకపల్లి సెంటర్ నుండి అవనిగడ్డ సభ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి పాపారావు అభిమానులు, బంధుమిత్రులు, కూటమి నేతలు విరివిగా పాల్గొని ఆత్మీయ అభినందన సభను జయప్రదం చేయాలని కోరారు.

## యాదవుల ఆత్మీయ వన సమారాధన కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : బండి రామకృష్ణ మాట్లాడుతూ యాదవ జాతి ఔన్నత్యాన్ని కొనియాడారు యాదవులతో తనకున్న స్నేహబంధాన్ని నెమరువేసుకుంటూ యాదవులు నమ్మకానికి ప్రతిక అని ప్రపంచవ్యాప్తంగా ఆరాధించే జీసస్ తొలిగా యాదవులకే దర్శనం ఇచ్చారని కలియుగ దైవమై ప్రపంచవ్యాప్తంగా భక్తులు కలిగిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన వెంకటేశ్వర స్వామి తొలి దర్శనం యాదవులకి ఇవ్వడమే కాకుండా యాదవుల వంశపారపర్యంగా ప్రతిరోజు శ్రీవారిని తొలి దర్శనం చేసుకునే భాగ్యాన్ని ప్రసాదించిన విషయాన్ని తెలుపుతూ ప్రతి యుగంలో యాదవుల చరిత్ర ఉందని యాదవులు నాకు ఆత్మబంధువులని యాదవ వన సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం నా కుటుంబ సభ్యులతో పాల్గొన్నట్టుగా ఉందని తెలిపారు యాదవుల అభివృద్ధికి తన వంతు చేయూతనిస్తానని ప్రభుత్వపరంగా సహకారం అందించేందుకు కృషి చేస్తానని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## నవగ్రహ సహిత మృత్యుంజయ శాంతి హోమం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో చివరి రోజు అయిన ఆదివారం ఉదయం 10 గంటలకు సామూహిక నవగ్రహ సహిత మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ ఈ హోమాన్ని నిర్వహించారు. పండితులు శ్రీయుతులు రాజేశ్వర్, వాసుదేవాచార్యులు, గోవర్ధన్ శర్మ, శంకర మల్లిఖార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు. పోలి స్వర్గానికి వెళ్ళే కార్యక్రమంసోమవారం వేకువజామున 4.30 గంటలకు పోలి స్వర్గానికి వెళ్ళే కార్యక్రమం నిర్వహిస్తారు. మహిళలు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. దీనితో కార్తీక మాసం ముగింపు పలుకుతారు. ప్రతి సోమవారం జరిగే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

## అదుపుతప్పి మహేంద్ర వ్యాన్ పల్టీ వ్యక్తి మృతి





**కృత్తివెన్ను డిసెంబర్ 1 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గరిసిపూడి పంచాయతీ దోమనగుంది గ్రామానికి చెందిన బొడ్డు మోహన్ కుమార్ (40) శనివారం సాయంత్రం 4 గం.లకు మహేంద్ర వ్యాన్ అదుపుతప్పి పల్టీ కొట్టడంతో మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం శనివారం చేపల ప్యాకింగ్ పనికి వెళ్లి తిరిగి వ స్తుండగా పుట్లపూడి నుంచి గరిశపూడి వస్తుండగా మాట్లం రోడ్డు వద్ద మలు పు తిరు గుతుండగా మహేంద్ర వ్యాన్ అదుపుతప్పి పక్కనే ఉన్న చెరువులో పల్టీ కొ ట్టింది. అందులో ఉన్న మోహన్ చెరువులో పడిపోవడంతో వెంటనే ప్రోక్లైన్ తీసుకువచ్చి మహేంద్ర వ్యాన్ పైకి తీయగా అప్పటికే మోహన్ కుమార్ మరణించినట్లు స్థానికులు వివరించారు. దీనిపై కలిదిండి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని బంధువులు తెలిపారు. మరణించిన మోహన్ కుమార్‌కి ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు. పొట్టకూటి కోసం పనికి వెళ్లిన భర్త విగత జీవుడై మరణించడంతో భార్య తీవ్రంగా రోదిస్తుంది. బంధువులు కుటుంబ సభ్యుల ఆక్రందనలతో గ్రామంలో తీవ్రవిషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆర్టీసీ బస్సులు ఫిట్నెస్ ఉండేలా చూడాలి

### మహేష్ ను పరామర్శించిన బడే గౌతం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఫిట్నెస్ లేని కాలం చెల్లిన బస్సులతో ప్రయాణికుల, కార్మికుల జీవితాలతో ఆటలు ఆడుకోవడం తగదని వైసీపీ అభిమాని బడే గౌతం అన్నారు. ఆర్టీసీ అధికారుల నియంత పోకడలకు మనస్థాపం చెంది ఆత్మహత్య ప్రయత్నం చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్టీసీ డ్రైవర్ మహేష్ ను ఆదివారం ఆయన పరామర్శించారు. ఇటీవల అవనిగడ్డ విజయవాడ కరకట్ట బస్సు ఐలూరు సమీపంలో అదుపు తప్పు గా ప్రయాణికులు ప్రమాదం నుండి బయటపడ్డారు. ఈ ప్రమాదానికి కారణం బస్సు డ్రైవర్ మహేష్ నిర్లక్ష్యమే అంటూ డిపో యాజమాన్యం తీవ్రంగా మందలించడంతో మహేష్ శనివారం సాయంత్రం సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేస్తూ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. వెంటనే మహేష్‌ను ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మచిలీపట్నం తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని క్యాపిటల్ హాస్పటల్ చేర్చగా ఆదివారం గౌతం చికిత్స పొందుతున్న మహేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు వస్తాయని వాడికి భయపడి ఆత్మకు చేసుకోవడం చేతకాని పద్ధతిని ఏ సమస్య అయినా ధైర్యంగా ఎదుర్కోవాలి అన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ చొరవ తీసుకొని ఆర్టీసీ చైర్మన్ నారాయణ రావును సంప్రదించి డిపోలో బస్సులన్నీ ఫిట్నెస్ ఉండేలా చూసి ఆర్టీసీ కార్మికులకు ప్రయాణికులకు భద్రత కల్పించాలని గౌతం కోరారు.

## రేషన్ దుకాణానికి దరఖాస్తులు ఆహ్వానం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిమ్మగడ్డ గ్రామం లోని 0632028 నంబర్ గల చౌక ధరల దుకాణము నకు డీలర్ నియామకం కొరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు ఈ నెల 14 తేది లోపు ధరఖాస్తు చేసుకోవాలని చల్లపల్లి ఇన్చార్జి తహశీల్దార్ జి.శ్రీలత తెలిపారు. దరఖాస్తు దారులకు ఈ నెల 20 తేదిన రాత పరీక్ష, 23 తేదిన మౌఖిక పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ పరీక్షలు జరుగు స్థలం హాల్ టికెట్‌లో తెలియచేస్తారని చెప్పారు. గంటన్నర పాటు జరిగే ఈ రాత పరీక్ష ను 80 మార్కులకు నిర్వ హిస్తారని ఆమె వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పినపాకలో మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు, ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



జి.కొండూరు మేజర్ న్యూస్: జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో పాటు, మైలవరం శాసనస భ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు భారీ మెజారిటీతో గెలుపొందడంతో జి.కొండూరు మండలంలోని పినపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మొక్కును తీర్చుకున్నారు. పినపాక శివారు నర్సాయగూడెంలో సత్తెమ్మ తల్లి అమ్మవారి దేవస్థానంలో మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొని అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టెంకాయలు కొట్టారు. తన గెలుపు కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదుమాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజలందరికీ మంచి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఒక్కో పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. తనపై అభిమానం చూపుతూ విశేషంగా ఆదరిస్తున్న మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సేవలందిస్తానని పేర్కొన్నారు. తను నాయకుడిని కాదని సేవకుడినని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి ఘనస్వాగతం లభించింది. ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా వెన్నెల మహిళా సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




నందిగామ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్: పట్టణం లోని గాంధీ సెంటర్ లో కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. ఏరియా వైద్యశాల నుండి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. మానవహారం లో నిలబడి నినాదాలతో హెచ్. ఐ. వి. రహిత సమాజాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్. ఎం శోభా మాట్లాడుతూ కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ సిబిఓ. 2007 వ సంవత్సరం లో ప్రారంభమైనది. 7 మండలాల్లో హెచ్ ఐ. వి.ప్రివెన్షన్ మీద పనిచేస్తుంది. హెచ్ ఐ వి ఎలా వస్తుంది, ఎలా రాదు అనే అంశం మీద ఎన్నో అవగాహనా కార్యక్రమాలు చేస్తూ హెచ్ ఐ వి తో వున్నవారికి కౌన్సిలింగ్ ఇప్పిస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. అంతేకాకుండా వారికి ఏ ఆర్ టి మందులు ఇప్పిస్తూ, వారి జీవిత కాలాన్ని పెంచుకునేలా చేస్తున్నామని అన్నారు. వారికి పౌష్టికాహారాన్ని కూడా ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏరియా హాస్పిటల్, కౌన్సిలర్ సుమన్, కె వి య ఎస్, సిబ్బంది, ఎమ్. ఆర్. ఆర్. కాలేజీ ఫార్మసీ విధ్యార్థులు కమ్యూనిటి మెంబెర్స్ పాల్గొన్నారు.

## ఉత్తమ కబడి రిఫరీగా పి ఈ టి రవి



నందిగామ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్: ఉత్తమ వ్యాయామ కబడీ రిఫరీగా నందిగామ చెందిన పి ఇ టి జక్కులూరి రవి, ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్ కమీషనర్ ఎస్పీ రాజశేఖర్ బాబు, కలెక్టర్ లక్ష్మీ షా చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. ఇటీవల విజయవాడ పోలీసు ఎ ఆర్ గ్రౌండ్ లో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ జరిగాయి. కబడీ, చెడుగుడు పోటీలలో జక్కులూరి రవి రిఫరీగా ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రవి ని అభినందిస్తూ అధికారులు ఉత్తమ కబడీ రిఫరీ అవార్డు అందజేశారు. ఉత్తమ కబడీ రిఫరీ అవార్డు గ్రహీత జక్కులూరి రవి ను నందిగామ చెందిన పలువురు ప్రముఖులు, మేధావులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# మిల్లర్ల దోపిడీ నుండి రైతులను రక్షించాలి



**అన్ని రకాల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి**

**పౌరసరఫరాల శాఖ మంత్రి ఈ ప్రాంతంలో పర్యటించి రైతులకు భరోసా కల్పించాలి**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్**

చల్లపల్లి మేజర్ న్యూస్ : మిల్లర్ల దోపిడీని అరికట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో దివి సీమ ప్రాంతంలో ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని ఏపీ రైతు సంఘం నేతల బృందం ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రసాద్ చల్లపల్లి మండలం వక్కలగడ్డ లో మాట్లాడుతూ రైతుల కష్టాన్ని ఆసరాగా చేసుకుని మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ ప్రాంతంలో ని రైతులు 1061, 1262, 1318, 1224 రకాల వరిని సాగు చేయగా రైస్ మిల్లర్లు 1061 రకం తప్పితే మిగతా వాటిని కొనుగోలు చేయడం లేదని, మిగతా రకాల ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని ప్రకటించడంతోనే రైతులు ఈ రకాలను పండించారని ఇప్పుడు ఇవి కొనుగోలు చేయకపోవడం రైతులను ఇబ్బందులు పెట్టడం కాదా అంటూ ప్రశ్నించారు. ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘంటసాల మండలం దేవరకోట గ్రామానికి చెందిన రైతు దోనేపూడి గోపికృష్ణ ఈ సమస్యను స్థానిక తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా, తాసిల్దార్ మిల్లర్స్‌తో మాట్లాడినప్పటికీ మిల్లర్లు మిగతా రకాలు కొనమని కరాఖండిగా చెబుతున్నారని, తాసిల్దార్ స్థాయిలో కూడా ఈ సమస్య పరిష్కారం కాలేదని తన దృష్టికి తీసుకొచ్చినట్లు కె వి వి ప్రసాద్ వివరించారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని జాగ్రత్త చేసుకునేందుకు రైతులకు కనీసం టార్పాలిన్లు కూడా సమకూర్చటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గత ప్రభుత్వం తార్పాలిన్లు ఇవ్వలేదని, కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అయినా రైతులను ఆదుకుంటుందని రైతులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. రైతు సేవ కేంద్రం వద్ద నిర్ధారించిన తేమశాతం మిల్లర్ల వద్దకు వెళ్లగానే ఎందుకు పెరిగిపోతుందో అర్థం కావడం లేద న్నారు. ఈ వ్యవహారంపై తూనికలు, కొలతల శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు ఖాళీ లేదని సాకు చూపిస్తున్నారని,రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యాన్ని పక్క జిల్లాల మిల్లులకైనా తరలించేందుకు కలెక్టర్ జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున విన్నవించారు. పక్క జిల్లా వాసైన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ ప్రాంతంలో పర్యటించి అన్నదాతలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం నిబంధనల ప్రకారం రైస్ మిల్లర్స్ ధాన్యం కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. రైతు సేవ కేంద్రంలో ఇచ్చిన తేమశాతాన్ని పరిగణంలోకి తీసుకొని మిల్లర్లు కొనుగోలు చేయాలనీ, లేనిపక్షంలో అధికారులు మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. రైతులు హమాలీ చార్జీలు బస్తా కి 20 రూపాయలు చెల్లిస్తుంటే ప్రభుత్వం నుంచి 6. 85 పైసలు మాత్రమే వస్తుందని మిగిలిన మొత్తం రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. రవాణా ఖర్చులు ఇప్పటివరకు రాలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ రామారావు,రైతు సంఘం నాయకులు మల్లిపెద్ది బోసు, మాలెంపాటి కోటేశ్వరరావు, నక్క శ్రీను కొల్లూరి శ్రీధర్, దాసరి గోపాలకృష్ణ, సాయి బాబు, అట్లూరి వెంకటేశ్వరరావు,అల్లూరి బాబురావు, గోగినేని రత్తయ్య, దోనేపూడి గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పై అవగాహన నిర్వహించిన ట్రాఫిక్ సీఐ సతీష్



నందిగామ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్:ఎన్టీఆర్ జిల్లా సిపి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏడిసిపి ప్రసన్నకుమార్ ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐ సతీష్ ట్రాఫిక్ పై హెల్మెట్ ధరించటం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నందిగామ పట్టణంలో చందాపురం రోడ్డులో ట్రాఫిక్ సిఐ సతీష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించడం ఏదైనా ప్రమాదం జరిగిన ప్రాణ హాని ఉండదని తీవ్ర గాయాల నుండి తప్పించుకోవచ్చని ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల మన ప్రాణాలను కాపాడుకోవచ్చు అని ట్రాఫిక్ సీఐ అన్నారు. ద్విచక్ర వాహనదారులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పై పలు సూచనలు చేశారు ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ ఉండాలని పరిమితికి మించి అధికంగా ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకోకూడదని తెలిపారు పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు ఆటోలో ప్రయాణించే మహిళల పట్ల గౌరవంగా ఉండాలని సిఐ తెలిపారు. తల్లిదండ్రులు కూడా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ అన్నారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కాపు సేవా సమితి వన సమారాధన





నందిగామ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్: కాపు సేవ సమితి ఆధ్వర్యంలో పట్టణ శివారు పల్లగిరి రోడ్డు లో ఉన్న భద్రయ్య మామిడి తోట లో ఘనంగా కాపు వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. 11 వేల మంది పాల్గొన్న ఈ వన సమారాధన ఆటపాటలతో ఉల్లాసంగా ఉసిరి చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన రావు, అఖిల భారత చిరంజీవి యువత కమిటీ సభ్యులు సుగుణ బాబు, కృష్ణ ప్రసాద్, శ్యాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రమణ బాబు,సిపిఐ సుబ్బారావు, సామినేని కృష్ణ ప్రసాద్ తదితరులు లో పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలియజేసారు.

అనంతరం కాపు సంఘం నాయకులు ముఖ్య అతిథులకు ని దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో వన సమారాధన నిర్వాహకులు పూజారి రాజేష్, కమిశెట్టి వెంకటేశ్వరరావు, పుప్పాల భరత్ సాయి, పారుపల్లి హరిబాబు, వడ్డెల శ్రీను పాల్గొన్నారు.

# సేవకులను సత్కరించిన చంద్ర శేఖర్ ఆజాద్, రిటైర్డ్ పోలీసు ఎస్.పి.మూర్తి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పరమేశ్వరుని సేవలో నిరంతరం పాల్గొంటున్న సేవకులను, అర్చకులను రిటైర్డ్ పోలీసు ఎస్.పి. గూడూరి వెంకట సత్యనారాయణ మూర్తి, ప్రముఖ సేవకులు పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్, ఆధ్యాత్మిక సేవకులు ఎస్ ఎస్. ఆర్. ఆంజనేయులు, ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ శాలువాలు కప్పి సత్కరించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో అర్చకులు, సేవకులను సత్కరించారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయం ధర్మకర్త నంద కిషోర్, వేములపల్లి వెంకట సీతారామయ్య తదితరులు మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర మల్లె గౌహం కుమార్ శర్మ సేవలను కొనియాడారు. దేవాలయం అభివృద్ధి గణనీయంగా పెరిగిందన్నారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ఈ దేవాలయం గౌతమ్ శర్మ కృషి ఫలితంగా పెద్ద క్షేత్రంగా విరాజిల్లుతోందన్నారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి కార్యక్రమానికి మహిళలు సహకారం అందిస్తున్నారని సహస్ర దీపోత్సవం కార్యక్రమానికి, ప్రతి నెలా శివుని జన్మ నక్షత్రం రోజున వారు చేస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రతి రోజు పరమేశ్వరునికి ఉదయం, సాయంత్రం ప్రసాదాలు పంపిణీ నిర్వహణ కార్యక్రమం అభయాంజనేయ స్వామి వారి ఆలయం ధర్మకర్త నందే కిషోర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, ఒక్క రోజు కూడా ప్రసాదానికి ఆటంకం రాకుండా కార్యక్రమం నిర్వహించారని ఆయనను అభినందించారు. కార్తీక మాసం కార్యక్రమాలు విజయవంతం కావడానికి అందరూ చేసిన కృషి ఫలితమే అని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ పేర్కొన్నారు. ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమం ముగింపు గత నెలరోజులుగా ధ్వజస్తంభం పైన ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమం ఈ రోజుతో ముగిసింది. ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమం ఆఖరు రోజు కావడంతో మహిళలు భారీగా తరలి వచ్చారు.

# రాష్ట్ర ప్రజలపై 15,485 కోట్ల విద్యుత్ ఛార్జీలు పెంచి బాదుడే బాదుడు



**కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచేసింది**

**సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఏ ఒక్కటీ అమలు చేయలేదు : మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ కనుసన్నల్లోనే ఇసుక, బుసక అక్రమ రేషన్ దందా కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై విద్యుత్ శాఖ 15485 కోట్ల రూపాయలు పెంచి అదనపు భారాన్ని మోపిందన్నారు. రాష్ట్రంలో గాని నియోజకవర్గంలో గాని మాటలు తప్ప చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. 22 ఏ జీవోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ జీవోను అమలు చేసి రైతులను మోసం చేసింది అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏలాంటి అన్యాయం చేసిన పోరాటాలకు వైసీపీ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. నియోజకవర్గంలో పేకాట కోడి పందాలకు నిలయంగా మారి కొనసాగుతున్నాయని మండలి తన కుటుంబ సభ్యుల సహకారంతోనే జరుగుతున్నాయన్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో రైతులు యంత్రాల సహాయంతో కోసిన ధాన్యాన్ని వెంటనే నిబంధనలు సడలించి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎంత అవినీతి జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని,కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతిని సోషల్ మీడియా ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తుంటే సోషల్ మీడియాలో కథనాలను ప్రసారం చేసే వారిని గొంతు నొక్కి భయభ్రాంతులకు గురి చేసి అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బంది చేస్తున్నారని,రాష్ట్ర ప్రజలు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నియోజకవర్గంలో గడిచిన ఆరు నెలల్లో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని సింహాద్రి తెలిపారు గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు మినహాయించి ఏ విధమైన నిధులను కూటమి ప్రభుత్వ మంజూరు చేయలేదని ఎదురుమొండి, ఏటి మొగ బ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వంలో నిధులు మంజూరైనప్పటికీ నేటికీ పనులు ప్రారంభించలేదన్నా రు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే గానీ చేతల ప్రభుత్వం కాదని రాష్ట్ర ప్రజలకు అర్థమైందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ తుంగల సుమతీ దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి గాజుల జై గోపాల్, కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, మండల యూత్ కన్వీనర్ చింతలపూడి బాల భాస్కరరావు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాము పుట్టినరోజు వేడుకలు







**నందివాడ,మేజర్ న్యూస్:** గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు కార్యక్రమాలు ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము, యలవర్తి, రావి పూల మాలలతో అనంతరం ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు, పలువురు పట్టణ ప్రముఖులు పుష్పగుచ్చాలు అందజేస్తూ ఎమ్మెల్యే రాముకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే రాము కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఎమ్మెల్యే రాము మిఠాయిలు పంపిణీ చేశారు. గుడివాడ అభివృద్ధి ప్రజలకు మంచి చేసేందుకు అమెరికాలో సర్వ సుఖాలు వదులుకొని గుడివాడ వచ్చిన ఎమ్మెల్యే రాము అనతి కాలంలోనే ప్రజల మన్ననలు చూడడమే కాకుండా..53వేల రికార్డు స్థాయి మెజార్టీతో విజయం సాధించారని ఎన్టిఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేలా క్రీడ ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా యలవర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, స్టేడియం కమిటీ సభ్యులు వల్లభనేని ప్రసాద్, గుండిమెడ రాఘవేంద్రరావు, మేనేజర్ సత్యనారాయణ, కోచ్‌లు మారేళ్ళ వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, బాజీ ఖాన్, మల్లికార్జునరావు, పలువురు కూటమి పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఎస్.ఎస్.ఆర్. కుటుంబసభ్యులతో సినిమా నటీ కల్పలత

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దాదాపు 50 చలన చిత్రాలు, 50 సీరియల్స్ లో నటించిన గార్లపాటి కల్పలత ఆదివారం ఉదయం హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో జరిగిన నవగ్రహ సహిత మృత్యుంజయ హోమంలో పాల్గొన్నారు. కార్తీక మాసంలో తరచూ ఆమె ఇక్కడకు వస్తూ పరమేశ్వరుని దర్శించుకుంటున్నారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమార్తెలు అమెరికాలో వుంటున్నారు. ఆమె సినిమాలలో మంచి నటిగా గుర్తింపు పొందారు. ఆమె కార్తీక మాసంలో శివమాల వేసుకున్నారు. తాజాగా ఆమె అల్లూ అర్జున్ సినిమా పుష్ప చిత్రంలో ఆయనకు తల్లిగా నటిస్తోంది. ఆమె ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సేవకులు పాత్రికేయులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు.

## 10 కేజీల కర్పూరంతో రాజశేఖర్ స్వామి వారికి హారతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కార్తీక మాసం ముగింపు సందర్భంగా స్థానిక శివాలయంలో కొలువున్న శ్రీ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారికి 10 కేజీల కర్పూరంతో మహా హారతి ఇచ్చారు.ఆలయ అర్చకులు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని 30 రోజులపాటు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించగా ఉదయం సాయంత్రం భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్తీక మాసం చివరి రోజు అయినా శనివారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల పవన్ సాయి ఆధ్వర్యంలో స్వామివారికి పది కేజీల కర్పూరంతో హారతి ఇచ్చి కార్తీక మాసానికి ముగింపు పలికారు. ముగింపు సందర్భంగా భక్తులు విరివిగా తరలివచ్చి హారతి తీసుకొని స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు భక్తులు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## షిర్డీ క్షేత్రం దర్శించుకున్న బుద్ధప్రసాద్




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** షిరిడి పర్యటనలో ఉన్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ పుణ్యక్షేత్రంలో సాయినాధుని దర్శించుకున్నారు. రాష్ట్రేతర తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో షిర్డీ లో జరుగుతున్న జాతీయ తెలుగు భాషా సదస్సు సందర్భంగా షిర్డీ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ షిర్డీ లోని శ్రీ సాయినాధుని దివ్య మందిరాన్ని దర్శిం చుకున్నారు. ఆయన వెంట భార్య విజయలక్ష్మీ, కొడుకు కోడలు మండలి వెంకట్రామ్, సాయి సుప్రియ, అల్లుడు,కుమార్తె శీలం అశ్విన్ కుమార్, కృష్ణ ప్రభలు అత్యంత భక్తిశ్రద్ధలతోసాయిబాబాకు ప్రత్యేక పూజలు జరిపించు కున్నారు.

## నూతన షాపు ప్రారంభంలో విజయ్

**పామర్రు డిసెంబర్ 1**
**మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజ కవర్గ జనసైనికుడు బుల్లా త్యాగరాజు (బుల్లా కింగ్) గుడ్లవల్లేరు సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫుట్ వేర్ షాపు ప్రారంభోత్సవ వేడుకల్లో జనసేన పార్టీకి చెందిన పామర్రు నియోజకవర్గ సీనియర్ నాయకుడు నరాల శెట్టి వెంకట విజయ్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు సుబ్బు శనగల, కోలా శివ, బోగాది లీలా కృష్ణ, పచ్చిగళ్ళ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈ నెల 2వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

## నేడు మీకోసం- ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**బంటుమిల్లి, మేజర్ న్యూస్ :** బంటుమిల్లి లోని మండల తాసిల్దార్ కార్యాలయంలో, కృష్ణా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలను అనుసరించి మండల స్థాయి మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10:30ని " నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి బంటుమిల్లి మండల స్థాయిలోని అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు అందరూ హాజరవుతారు కావున బంటుమిల్లి మండల ప్రజలందరూ తమ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవలసిందిగా బంటుమిల్లి మండల తహసీల్దార్ భరత్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**ఏ.కొండూరు, డిసెంబర్1, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏ కొండూరు మండలం గొల్లమందల గ్రామంలో ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సభ్యులు సానుభూతిపరుల విస్తృత సమావేశం తేళ్లూరి సంగీత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం పట్టణ నగరాల ప్రాంతంలో నివేసిన స్థలం ఇస్తానని ఎన్డీఏ ప్రభుత్వం వాగ్దానం చేసిందని అలాగే విద్యుత్ చార్జీలు పెంచమని చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి పేదవాడికి పెన్షన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల సిపిఐ ఇన్చార్జి కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ ప్రతి సభ్యుడు చేసుకోవాలని సకాలంలో సభ్యత్వం చెల్లించి ప్రజా సమస్యలపై దృష్టి సారించి పనిచేయాలని పార్టీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి కోలా లక్ష్మీకాంతం,టి రాహేలు, గొల్లమందల అమృతం, వీరమల్ల సామేలు, సావిత్రి, నిర్మల, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా ఎస్ఆర్వైఎస్పీ కళాశాల పూర్వ విద్యార్థుల కార్తీక వన సమారాధ





**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కార్తీక మాసం చివరి రోజు కావడంతో మండల పరిధిలోని నడకుదురులో వేంచేసియున్న పృధ్వీశ్వర స్వామి వారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. చల్లపల్లిలోని ఎస్ ఆర్ వై ఎస్ పి జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ తగిరిశ సాంబశివరావు మాస్టారు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు కార్తీక వన సమారాధన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కళాశాల స్మృతులను తలుచుకుంటూ ఆనందంగా గడిపారు. ఉసిరి వనంలో ప్రత్యేకంగా వేసిన పందిళ్ళ నడమ తమ స్నేహాన్ని ఒకరితో మరొకరు పంచుకుంటూ సహ పంక్తి భోజనాలు చేశారు.. కార్యక్రమంలో సుమారు 150 మందికి పైగా ఎస్ఆర్వైఎస్పీ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తగిరిశ సాంబశివరావు మాస్టారు దంపతులను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాస్టారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న వనసమారాధనకు అధిక సంఖ్యలో పాల్గొంటూ విజయవంతం చేస్తున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు అందరినీ అభినందించారు. చివరిగా ఒకరికి ఒకరు వీడ్కోలు పలుకుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

### నందివాడలో ఘనంగా నిర్వహించిన

## ఎమ్మెల్యే వెనిగండ్ల రామ పుట్టినరోజు వేడుకలు



**పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు, మండల ప్రజలు**

**నందివాడ,మేజర్ న్యూస్:** మండలం లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో జరిగిన వేడుకల్లో టీడీపీ శ్రేణులు, మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూల మొక్కలు, జ్ఞాపికలతో ఎమ్మెల్యే రాముకు పార్టీ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసిన ఎమ్మెల్యే రాము పార్టీ నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడాతూ కృషి పట్టుదలతో ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. అనతి కాలంలోనే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించడం గొప్ప విషయం అన్నారు. గుడివాడ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిలో తామంతా భాగస్వామ్యం అవుతామని ఈ సందర్భంగా పిన్నమనేని పేర్కొ న్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి ఆమడు దూరంలో ఉన్న నందివాడ మండలంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాము గొప్ప నాయకుడని మండల టీడీపీ నాయకులు కొనియాడారు. ఎమ్మెల్యే రాము పుట్టినరోజు వేడుకల్లో ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టీడీపీ నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరి జగన్ మోహన్ రావు, మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మండల పరిధిలోని అనేక గ్రామాల టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





## గుడివాడ ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు డిసెంబర్ 1 మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు వెనిగండ్ల రాము పుట్టినరోజు వేడుకలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ లతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాముతో కేక్ కట్ చేయించి, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.

### హెల్మెట్ ధారణ- రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించే నేపథ్యంలో..

# బైక్ ర్యాలీని నిర్వహించిన జగ్గయ్య పేట పోలీసులు



**జగ్గయ్య పేట, మేజర్ న్యూస్ :** సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలలో హెల్మెట్ పై అవగాహన కల్పించేందుకు ఆదివారం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు ఆదేశాల మేరకు రూరల్ డి. సి.పి ఉమామహేశ్వర రాజు పర్యవేక్షణలో నందిగామ ఏ. సి. పి ఏ. బి. జి. తిలక్ ఆధ్వర్యంలో, జగ్గయ్య పేట ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లు వారి సిబ్బంది తో కలిసి జెండా ఊపి సుమారు 250 మోటారు వాహనాలు (బైకులు) తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జగ్గయ్య పేట టౌన్ పాతగెడ్డ వద్ద నుండి మొదలై బలుసుపాడు సెంటర్ – ఎన్. టి. ఆర్ సర్కిల్ – కోదాడ రోడ్డు – కమలా థియేటర్ వరకు వినూత్నంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ. సి. పి. మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు, ప్రజలకు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, "సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ మస్ట్" అను నినాదంతో హెల్మెట్ యొక్క ఆవశ్యకత తెలియజేయడానికి, రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ దరించకపోవడమే కారణం అన్నారు. ముఖ్యంగా యువత వాహనాలను నడిపే సమయంలో ఎంతో జాగ్రత్త వహించాలి. ఎక్కడా నిర్లక్ష్యంగా, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, మీ ఇంటిలోని వారు మీ మీద చాలా ఆశలు పెట్టుకుని జీవిస్తారని వారికి తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులను రోడ్డు ప్రమాదాల బారి నుండి రక్షించే ప్రయత్నంలో భాగంగా హెల్మెట్ల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ క్రమంలో రోడ్డు పై హెల్మెట్ లేకుండా వెళుతున్న వాహనాధాలకు వీనూత్నంగా గులాబీ పూలను అందించి హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏ. సి. పి ఏ. బి. జి. తిలక్, జగ్గయ్య పేట ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లు, ఎస్. ఐ. లు సిబ్బంది, 500 మంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సేవలో ఆజాద్, సౌజన్య దంపతుల సేవలు చిరస్మరణీయం



భారీగా హాజరైన మహిళలు



పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్, సౌజన్య, రిటైర్డ్ పోలీస్ ఎస్.పి. గూడూరి వెంకట సత్యనారాయణ మూర్తి, ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు

(మొదటిపేజీ తరువాయి)

పామర్తి చంద్ర శేఖర్ కృష్ణా జిల్లా, పెడన నియోజక వర్గంలోని బర్రిపాడు గ్రామానికి చెందిన వారని ఆయన వారి గ్రామంలో శ్రీ సాయిబాబా ఆలయాన్ని నిర్మించారని పలుచోట్ల ప్రజాహిత దైవ కార్యక్రమాలకు తన సహకారం అందిస్తున్నారని వారి జన్మదిన వేడుకలలో తాను పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మంచిర్యాల రిటైర్డ్ పోలీస్ ఎస్.పి. గూడూరి వెంకట సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గతంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ఈ ఆలయం ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ శర్మ కృషి వల్ల పెద్ద క్షేత్రంగా విరాజిల్లుతోందని పేర్కొన్నారు. ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు అంటే తనకు మంచి అభిమానం వున్నదని చెబుతూ పాత్రికేయునిగా సుదీర్ఘమైన సేవలు అందించారని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం సాగించారన్నారు. అంతేకాకుండా సామాజిక సేవతో పాటు ఆధ్యాత్మిక సేవలో ఆయన గణనీయమైన కృషి సాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రముఖ వాకాడ కెమికల్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ యజమాని వాకాడ శ్రీరామ్ కుమార్, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త నంద కిషోర్, భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్, అర్చకులు రాజేశ్వర్, వాసుదేవాచార్యులు, గోవర్ధన్ శాస్త్రి, శంకర మల్లిఖార్జున శర్మ, కొప్పిశెట్టి సూర్యనారాయణ, నరుకుర్తి సత్యనారాయణ, మహిళలు పామర్తి సౌజన్య, జానకీ లక్ష్మి, తులసీ గోవర్ధని, మైనేని సరిత, కుసుమ, లక్ష్మీ శ్యామల తదితరులు పాల్గొన్నారు. భారీగా మహిళలు పాల్గొన్నారు. పరమేశ్వరుని సేవకులకు సత్కారం కార్తీక మాసం నెలరోజులపాటు భక్తులకు విశేషమైన సేవలు అందించిన వారందరికీ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం తరుపున శాలువాలు కప్పి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ సత్కరించారు. మహిళల తరుపున పామర్తి సౌజన్యను ఘనంగా సత్కరించారు. దేవాలయంలో కార్తీక మాసంలో విశేషమైన సేవలు అందించిన వారికి, సేవకులకు రిటైర్డ్ పోలీస్ ఎస్.పి. గూడూరి వెంకట సత్యనారాయణ మూర్తి నగదు బహుమతి అందచేశారు. అలాగే ప్రముఖులు పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్ సౌజన్య దంపతులు సేవకులకు నగదు బహుమతి అందచేశారు. అనుకోని విధంగా ఇంత ఘనంగా నా జన్మదిన వేడుకలలో పాల్గొని తనకు శుభాకాంక్షలు అందించిన భక్త బృందానికి చంద్ర శేఖర్ ఆజాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# రిషితేశ్వరి కేసులో రాష్ట్ర ప్రభుత్వమే హైకోర్టులో ఆప్పీల్ చేయాలి

**గుంటూరు మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ,) ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక శంకర్ విలాస్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు,ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ అరుణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంచలమైన ఘటన ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో 2015 జులై 14వ తేదీన ఆర్కిటెక్చర్ చదువుతున్న రిషితేశ్వరి అనే విద్యార్థిని ర్యాగింగ్ వేధింపులు తట్టుకోలేక యూనివర్సిటీ హాస్టల్ గదిలో ఉరి వేసుకొని చనిపోయింది. చనిపోయేముందు సూసైడ్ నోట్ లో తన ఆత్మహత్యకు కారణం ర్యాగింగ్ అని తనని సీనియర్ విద్యార్థులు వేధిస్తున్నారని వివరంగా వివరంగా సూసైడ్ నోట్ రాసి చనిపోయింది. ఈ కేసులో ముగ్గురు విద్యార్థుల ను అప్పుడు ఆర్కిటెక్చర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బాబురావుని నిందితులుగా వారి తల్లి దండ్రులు కేసు నమోదు చేశారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి కేసు నడుస్తుంది. ఇప్పుడు న్యాయస్థానం తీర్పునిస్తూ ఈ కేసు కొట్టి వేయటంని





బాధాకరం. రిషితేశ్వరి కేసులో నిందితులను శిక్షించాలని ప్రభుత్వం పైకోర్టుకి ఆపిల్ చేయాలి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమానికి మద్దతు తెలియజేసిన వారు అనురాధ, స్వాతి, భాష, ఐద్వా నాయకురాలు రమణ, పద్మ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే సమీర్, నగర అధ్యక్షుడు యశ్వంత్, నగర సభ్యులు నరేంద్ర,సుభాని,షంషీర్, శివాజీ, సందీప్, బాబు,రిహాన్,భాను, తదితరులు పాల్గొన్నారు.

# పోలి స్వర్గం.. అత్తా కోడళ్ల కథ



(మొదటిపేజీ తరువాయి)

ప్రాధాన్యతనే కాదు, ఆ ఆచారాన్ని నిష్కల్మషంగా పాటించాల్సిన అవసరాన్నీ తెలుపుతుంది. పూర్వం కృష్ణాతీరంలోని ఓ ఊరిలో ఒక ఉమ్మడి కుటుంబం ఉండేది. ఆ కుటుంబంలో ఐదుగురు కోడళ్లు ఉండేవారంట. వారందరిలోకి చిన్నకోడలే పోలి. చిన్నతనం నుంచే పూజలు, దేవుడు అంటే ఎనలేని భక్తి. కానీ అదే భక్తి ఆమె అత్తగారికి కంటగింపుగా మారింది. తనలాంటి మహా భక్తురాలు వేరొకరు లేరని, ఆచారాలను పాటించే హక్కు ఆమెకే ఉందన్న అహంభావం. అందుకే కార్తికమాసం రాగానే చిన్నకోడలిని కాదని మిగతా కోడళ్లను తీసుకుని నదికి వెళ్లి స్నానం చేసి దీపాలను వెలిగించి తిరిగొచ్చేది. ఈలోగా కోడలు ఎక్కడ దీపం పెడుతుందోనన్న అనుమానంతో అవసరమైన సరంజామా ఇంట్లో అందుబాటులో లేకుండా జాగ్రత్తపడి వెళ్లేది అయితే, పోలి దీపం పెట్టకుండా అత్తగారు చేసిన ప్రయత్నాలు సాగలేదు. పెరట్లోని పత్తి చెట్టు నుంచి కాసింత పత్తిని తీసుకుని దానితో వత్తి చేసి, కవ్వానికి ఉన్న వెన్నను దానికి రాసి దీపాన్ని వెలిగించేంది. ఆ దీపం కూడా ఎవరి కంటా పడకుండా దానిపై బుట్టని బోర్లించేంది. ఇలా కార్తీకమాసమంతా నిర్విఘ్నంగా దీపాలను వెలిగించింది పోలి. చివరికి మార్గశిర అమావాస్య రోజు రానే వచ్చింది. కార్తీకం చివరి రోజు కాబట్టి ఆ నాడు కూడా నదీస్నానం చేసి ఘనంగా దీపాలను వదిలేందుకు అత్తగారు బయల్దేరింది. వెళుతూ వెళుతూ పోలికి ఆ రోజు కూడా దీపాలను వెలిగించే తీరిక లేకుండా పనులన్నీ అప్పగించింది. కానీ, పోలి ఎప్పటిలాగే ఇంటిపనులు చకచకా ముగించి, కార్తీక దీపాన్ని వెలిగించింది. ఎన్ని అవాంతరాలు ఎదురైె, ఎంత కష్టమైనా కూడా ధర్మాచరణ చేసిన పోలిని చూసి దేవదూతలు ముచ్చపడ్డారు. వెంటనే ఆమెను బొందితో స్వర్గానికి తీసుకువెళ్లేందుకు పుష్పక విమానం దిగి వచ్చింది. అప్పుడే ఇంటికి చేరుకుంటున్న అత్తగారూ, ఆమె మిగతా కోడళ్లూ... ఆ విమానాన్ని చూసి, అది తమ కోసమే వచ్చిందని మురిసిపోయారు. కానీ అందులో పోలి ఉండేసరికి నిర్ఘాంతపొయ్యారు. ఎలాగైనా ఆమెతో పాటు తాము కూడా స్వర్గానికి వెళ్లాలనుకునే ఆత్రంలో పోలి కాళ్లు పట్టుకుని వేలాడే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. విమానంలోని దేవదూతలు, పోలికి మాత్రమే స్వర్గానికి చేరుకునేంతటి నిష్కల్మషమైన మనసుందని చెబుతూ వారిని కిందకి దింపారు. ఈ నేపథ్యంలో తెలుగునాట మహిళలంతా పోలిని తల్చుకుంటూ అమావాస్య రోజు ఉదయాన్నే అరటిదొప్పలలో వత్తులను వెలిగించి నీటిలో వదులుతారు. ఇలా వదిలిన అరటి దీపాలను చూస్తూ పోలిని తల్చుకుంటారు. కార్తీకమాసంలో ఏ రోజు దీపాన్ని వెలిగించలేకపోయినా ఈ రోజున 30 వత్తులతో దీపం వెలిగించి నీటిలో వదిలితే.... ఆ మాసమంతా దీపారాధన చేసిన పుణ్యం వస్తుంది. వీలైతే ఈ రోజు పేద బ్రాహ్మణుడికి స్వయంపాకాన్ని దానం చేస్తారు. తెలుగువారు ఇటు పోలిని, అటు దీపాన్నీ కూడా శ్రీమహాలక్ష్మీ రూపంగా భావిస్తుంటారు. కాబట్టి చాలామంది ఈ పోలి దీపాలను అమావాస్య రోజున కాకుండా, మర్నాడు వచ్చే పాడ్యమి రోజున వెలిగించుకుంటారు. అందుకే దీన్ని పోలి పాడ్యమి అంటారు. ఇదీ పోలిస్వర్గం వివరం! కార్తీకంలో దీపాలను వెలిగిస్తే బొందితో స్వర్గానికి చేరుకుంటామా లేదా అన్న మాట అటుంచితే, ఆచారాన్ని పాటించాలన్న మనసు ఉన్నప్పుడు, మార్గం దానంతట అదే కనిపిస్తుందని చెప్పడం ఈ కథలోని ఆంతర్యం. భగవంతుని కొలవడానికి కావల్సింది శ్రద్ధే కానీ ఆడంబరం కాదు. అన్నింటికీ మించి ఆహంకారంతో సాగే పూజలు ఎందుకూ కొరగానివని ఈ కథ హెచ్చరిస్తుంది. అత్తాకోడళ్ల మధ్య సఖ్యత ఉండాలన్న నీతిని బోధిస్తోంది. అందుకే కార్తీకమాసంలో ప్రతి తెలుగు ఇంట్లో పోలిస్వర్గం కథ వినిపిస్తూనే ఉంటుంది.

## చౌక ధరల దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**బంటుమిల్లి మేజర్ న్యూస్:** బంటుమిల్లి మండల పరధి లో బంటుమిల్లి గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 2, మనేశ్వరం గ్రామం లోని రేషన్ షాప్ నెం 19 ఖాళీ లు భర్తీ చేయుటకు గాను రెవెన్యూ డివిజనల్ అధికారి, మచిలీపట్నం వారు నోటిఫికేషన్ జారీ చేసి యున్నారు. అర్హత గల వారు ధరఖాస్తూ లను పూర్తి చేసి ఓసి అభ్యర్థులు రు. 600 లు, మిగిలిన కేటగిరి వారు రు. 300 లు డిడి ను రెవెన్యూ డివిజనల్ అధికారి, మచిలీపట్నం వారి పేరు మీదుగా తీయవలెను ) ది. 14.12.2024 లోపు రెవిన్యూ డివిజనల్ అధికారి, మచిలీపట్నం వారి కార్యాలయంనకు పంపవలెను. అసంపూర్తి దరఖాస్తూలు తిరస్కరించబడును. అభ్యర్థి 10 వ తరగతి తో పాటు ఇంటర్మీడియట్ పాస్ అయి ఉండాలి. ది 24.11.2024 కు 18 సంవత్సరాలు నిండి, 40 సంవత్సరాలు మించకుండా ఉండాలి. 80 మార్కులు వ్రాత పరీక్ష, 20 మార్కులుకు ఇంటర్యూ కలదు. మరిన్ని వివరాలకు తహసీల్దార్, బంటుమిల్లి వారి కార్యాలయంలో సంప్రదిచవలసిందిగా తహసీల్దార్ వి వి భరత్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు.

## హంసలదీవి పర్యాటకులకు నిరాశ



**కోడూరు మేజర్ న్యూస్ :** తుఫాను ప్రభావంతో సముద్రం అలలు అల్లకల్లోలంగా ఉండడంతో హంసలదీవి సముద్రానికి వచ్చే పర్యాటకులను అనుమతి ఇవ్వకుండా గేట్లు మూసివేసినట్లు పాలకయ తిప్ప మెరైన్ సిఐ సురేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం పర్యాటకలు ఎక్కువగా వస్తారని ఊహించి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ఉండేందుకు పాలకాయ తిప్ప కరకట్ట వద్ద వున్న గేట్లను మూసివేసి వచ్చే పర్యాటకులకు సమస్యను విలరించి చెబుతూ విధులు నిర్వహించారు. అనేక మంది పర్యాటకులు నిరాశతో వెనుదిరిగి వెళ్ళారు.

## కృషి పట్టుదలతో విజయాలను సాధించగలం



**గుంటూరు మేజర్ న్యూస్ :** దృఢమైన సంకల్పంతో, కృషి, పట్టుదలతో జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోగలమని కస్టమ్స్, సెంట్రల్ జిఎస్టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి ఐఆర్ఎస్ పేర్కొన్నారు. ఈనెల 1వ తేదీ సాయంత్రం గుంటూరులోని భాష్యం ఆడిటోరియంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి సాదు నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అతి పేదరికం అనుభవిస్తూ దృఢమైన సంకల్పంతో అత్యున్నత స్థాయికి ఎదిగిన కట్టా సింహాచలం ఐఏఎస్, రేవు ముత్యాలరాజు ఐఏఎస్, ఎన్. బలరామ్ నాయక్ ఐఆర్ఎస్, గోవింద్ జైస్వాల్ ఐఏఎస్, బి. రాజకుమారి ఐపిఎస్ లాంటి ఉన్నతాధికారుల అభివృద్ధి క్రమాన్ని స్ఫూర్తిదాయకంగా వివరించి విద్యార్థులలో చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపారు. బాల బాలికలు మంచి అలవాట్లు, సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని, నమ్మకంతో కృషి చేస్తుంటే తోడ్పాటును అందించే మహనీయులు ఎందరో ఉన్నారన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ సాదు నరసింహారెడ్డి లాంటి అత్యున్నతాధికారి రాష్ట్రంలో రక్తం కొరతను తీర్చడానికి ఒకేరోజు 4,500 మందితో రక్తదానం చేసేలా కృషిచేసి ఘనతను సాధించారన్నారు. మానవత సంస్థ గత రెండు నెలలుగా ప్రతి ఆదివారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 350 మంది విద్యార్థిని విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో శిక్షణ ఇప్పించడం అభినందనీయమన్నారు. మానవత చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ పేదరికంలో ఉండి ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న 350 మందికి ఉచిత శిక్షణ ఇవ్వటం ద్వారా ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణులై కేంద్ర ప్రభుత్వం మెరిట్స్ స్కాలర్షిప్ ను అత్యధిక విద్యార్థులు పొందగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మానవత కార్యదర్శి కె. సతీష్ ప్రసంగిస్తూ 40 ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణా తరగతులకు హాజరు కావడం, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ప్రకాష్ తో పాటు పదిమంది నిష్ణాతులు అందించిన కృషిని అభినందించారు. ఈ సందర్భంగా మానవత అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు సంస్థకు లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రతినిధులు ఉప్పల సాంబశివరావు, చావ శివాజీ, వర్రె సుబ్రహ్మణ్యం, టి ధనుంజయ రెడ్డి, కె ఆనంద్, ఎన్ సాంబశివరావు, లక్ష్మీ సామ్రాజ్యం తదితరులు ప్రసంగించారు.

# దేవినేని వెంకటరమణ ఏరియా ఆసుపత్రి చైర్మన్‌గా వేపూరి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం



వేపూరి నాగేశ్వరరావు
సీనియర్ టీడీపీ నాయకులు



నాడు జన్మభూమి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న ఏపూరి నాగేశ్వరరావు అభినందిస్తున్న చంద్రబాబు




ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో నాగేశ్వరరావు



పట్టణానికి వరద నీరు వచ్చిన సమయంలో సేవా కార్యక్రమాల్లో నిమగ్నమైన నాగేశ్వరరావు



ఎన్నికల సమయంలో ముమ్మర ప్రచారంలో వేపూరి నాగేశ్వరరావు

**నందిగామ, డిసెంబరు 1, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు డిసెంబర్ 4వ తారీఖు బుధవారం దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు నూతన హాస్పటల్ అభివృద్ధి సొసైటీ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు వేపూరి నాగేశ్వరరావు అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 1983 వరకు కమ్యూనిస్టు భావజాలం తో విద్యార్థి ఉద్యమాలలో పాల్గొంటున్న సమాయం లో ఆనాడు ఖమ్మం ఎన్నికల ప్రచారని వచ్చిన ఎన్టీ రామారావు పిలుపు మేరకు విద్యార్థి దశలో వేపూరి నాగేశ్వరరావు తెలుగుదేశం చేరి అప్పటినుంచి ఇప్పటివరకు ఎన్నో మార్పులు చెందిన కూడా తెలుగుదేశం జెండానే బుజనా వేసుకుని పార్టీ అభివృద్ధి కృషి చేస్తున్నారు. అనాటి ఉభయరాష్ట్రాల తెలంగాణ ఉద్యమం లో పాల్గొని ఎన్నో కేసులలో ఆనాటి ప్రభుత్వం పెట్టి జైల్లో పెట్టింది నుంచి తెలుగుదేశం కార్యకర్తగా క్రియాశీలంగా పనిచేశారు. కొత్తగూడెం నియోజక వర్గం పాలవంచపట్టణ తెలుగు యువత అధ్యక్షుడుగా 4 ఇయర్స్, ప్రచారకార్యదర్శిగా అధికార ప్రతినిధిగా పనిచేశారు. 2005 పరిటాల రవి హత్య అనంతరం నా మీద 11 కేసులు పెట్టి నాకున్న చిన్నపాటి ఉద్యోగం నుంచి తీసివేసినారు అయినాకూడా నేను పార్టీ ఫుల్ టైం వర్కర్ గా పని చేసిన 2013 నుంచి నందిగామ వచ్చి 2014 లో నందిగామ పట్టణ ప్రచారకార్యదర్శిగా పనిచేశారు. 2019 లో అధికారం కోల్పోయిన తరువాత కూడా అమరావతి ఉద్యమం లో పాల్గొని అమరావతి జేఏసీనీ పెట్టి ఉద్యమం నడిపించారు.

ఆ నాడు బాపట్ల ఎంపీ నందిగం సురేష్ నాగేశ్వరావు, టీడీపీ నాయకుల పై సెక్షన్ 3 ఎస్టి ఎస్సి అట్రాసిటీ కేసు పెట్టి 15 రోజులు జైల్లో జీవితం గడిపారు. నందిగామ సబ్ జైల్ లో ఉన్న టీడీపీ నాయకులను లోకేష్ బాబు పరామర్శించారు. విశాఖ లో చంద్రబాబును ఇబ్బంది పెట్టినపుడు రాస్తారోకో చేస్తే కేస్ పెట్టారు. ఎమ్మెల్యే సౌమ్యని అరెస్ట్ చేసినపుడు అడ్డుకొంటే కేస్ పెట్టారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని విధాలుగా భయపెట్టి వేధించి కేసులు పెట్టినా ధైర్యంగా వెదుర్కొని గత మున్సిపల్ ఎన్నికలలో నాగేశ్వరరావు సతీమణి ఉషారాణిని కౌన్సిలర్‌గా నిలబెట్టి 32 లక్షలు ఖర్చు పెట్టారు. వైసిపి నాయకులు ఎన్ని రకాలుగా బెదిరించినా నాగేశ్వరరావు లొంగలేదు. ఇప్పుడు ప్రస్తుతం నందిగామ పట్టణ అధికార ప్రతినిధిగా, 13 వ వార్డు ఇంచార్జి గా ఏపూరి నాగేశ్వరావు పనిచేస్తున్నారు.

మేజర్ న్యూస్ ప్రత్యేక ఇంటర్వ్యూలో నాగేశ్వరావు మాట్లాడుతూ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా అవకాశం ఇచ్చినందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదములు తెలిపారు. దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి, రోగులకు అత్యున్నత స్థాయిలో మెరుగైన వైద్యసేవలు అందించడానికి అభివృద్ధి కమిటీ అంకిత భావంతో పనిచేస్తామన్నారు. ఆసు పత్రిని వంద పడకలు ఆసుపత్రిగా మార్పు చేసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య హయాంలో నూతన భవనాన్ని నిర్మాణానికి కృషి చేస్తున్నారు. రోగులకు, వైద్యులకు మధ్య అనుసంధానంగా కమిటీ సభ్యులు కృషి చేస్తాము, ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు నిస్సంకోచంగా వచ్చే పరిస్థితిని ఆసుపత్రిలో కల్పిస్తాము. వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ దృష్టికి ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను ఎమ్మెల్యే సౌమ్య సహకారంతో తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎంపీ కేసినేని శివనాద్ చిన్ని, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు రోగులకు అత్యంత నాణ్యమైన వైద్యసేవలు అందిస్తాము. జిల్లాలో అత్యుత్తమ ఆసుపత్రిగా నందిగామ గవర్నమెంట్ హాస్పిటల్‌కి మంచి పేరు తీసుకురావాలని తన వంతు ప్రయత్నం చేస్తానని ఏపూరి నాగేశ్వరరావు తెలిపారు.

## వర్షపాతం దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి



**నందిగామ, డిసెంబర్ 1, మేజర్ న్యూస్:** వర్షపాతం దృష్ట్యా, అధికారులు, రైతులు ఈ క్రింద అంశాలను అనుసరించాలి అని రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. రైతులు వరి పంటకోతలను కనీసం రెండు రోజులు వాయిదా వేయసుకోవాలి. రైతులు వారి పంటను కోసిన వెంటనే కొనే విధముగా క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండాలి అని తెలియజేశారు. క్షేత్రస్థాయి కార్యనిర్వాహకులందరూ రైతులు కోరినప్పుడు, ఏదైనా సహాయం కోసం సిద్ధంగా ఉండాలి అని తెలిపారు. ఏ రైతు కూడా కనీస మద్దత్తు ధర కంటే తక్కువ ధరకు అమ్మకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పండించిన వరిని సేకరించే విధముగా లేదా వర్షము కారణంగా అత్యవసర సమయంలో సురక్షితమైన స్థలంలో ఉంచేలా చూడాలి. కోసిన ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలియజేశారు. ప్రతి రైతు సేవా కేంద్రంలలో తగిన గోనె సంచులు అందుబాటులో ఉంచటమైనది. అందరు ఎంఏఓలు, తహశీల్దార్లు వారికి సంబందించిన వి వి ఏలు, వీఆర్వోలను తదనుగుణంగా అప్రమత్తం చేయవల సిందిగా కోరుటమైనది, వారు వారియొక్క కార్యాలయంలో అందుబాటులో ఉండేవిధంగా చూడాలి అని ఆదేశించారు.




## ఐఎఫ్‌టీయూ కార్యాలయ ప్రారంభం

**కంచికచర్ల, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ కంచికచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఐఎఫ్టియు భారత కార్మిక సంఘాల సమాఖ్య కంచికచర్ల మండల కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల కుమారు జెండాలు ఎగరేశారు. అనంతరం మండల ఐఎఫ్టియు మండల కార్యాలయాన్ని బి సి డబ్ల్యు యు జిల్లా అధ్యక్షులు ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరికృష్ణారెడ్డి కంచికచర్ల వీరులపాడు మండలాల నాయకులు లక్కిశెట్టి ఆంజనేయులు, కంభంపాటి శీను, గంగిశెట్టి సాంబశివరావు, మర్రిపుడి చిన్నా, షేక్ ఖాజాఫీరా, తిరుమల శెట్టి సత్యనారాయణ కలిసి ప్రారంభం చేశారు. అనంతరం హరికృష్ణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి రామకృష్ణ బి సి డబ్ల్యు యు ఉపాధ్యక్షులు కొప్పుల కుమారు మాట్లాడుతూ గడిచిన 5న్నర సంవత్సరాలుగా భవప, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు ఎక్కడ ప్రమాదాల బారిన పడ్డ కార్మికులకు నష్టపరిహారాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం 12 14 సర్కులర్ అమలు చేసి కార్మికులకు నష్టపరిహారం అందకుండా చేసిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి ఆరు నెలలు కావస్తున్న ఇంతవరకు సంక్షేమ బోర్డు గురించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోటి రూపాయలు ప్రకటించి సంవత్సరం అయినా ఆ డబ్బులు కార్మికుల సంక్షేమానికి అందుతున్నాయా లేదా అన్నది అర్థం కాని పరిస్థితిలో ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భవన, ఇతరనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని గతంలో మాదిరిగా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించారో ప్రస్తుతం అలాగే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల అధ్యక్ష కార్యదర్శులు లక్కీ శెట్టి ఆంజనేయులు, బండారు శీను, బడేటి దాసు, కంభంపాటి శ్రీను, కంగిశెట్టి బుజ్జి, కడియాల సత్యనారాయణ షేక్ బాజీ, మేడి శివ, కేసర గండేపల్లి పెండ్యాల వేములపల్లి గ్రామ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు కాకుమాను రామారావు జీనేపల్లి స్వామి శేషాచారిలి విజయలక్ష్మి పులి స్వాతి వీరులపాడు మండల నాయకులు షేక్ ఖాజా పేరా అల్లూరు నుండి తిరుమల శెట్టి సత్యనారాయణ పెద్దాపురం నుండి అశోకు పల్లంపల్లి నుండి నంద్రు రమేష్ వెల్లంకి నుండి శ్రీనివాస్ రెడ్డి తాటిగుమ్మి నుండి జిల్లా ఉపాధ్యక్షులు విజయరావు జమ్మారం బోమ్మారం బోడాడ గోకరాజుపల్లి పసుపులేటి ఆనందు ఎర్ర అబ్బాయి కంచికచర్ల మండల నాయకులు బల్లూరి సాంబశివరావు మర్రిపూడి చిన్న ఒంటి పులి రాజు కొమ్మనబోయిన ముత్తయ్య సయ్యద్ గాలిసా, ఉప్పు నరసింహారావు మహేష్, కంచికచర్ల మండల భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఎంలో ప్రతి ఏటా ఉత్తమ మహిళ విద్యార్థికి మొటపర్తి రామచంద్రమ్మ అవార్డు



**గన్నవరం, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ :** ఐఐఎంవీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, విశాఖపట్నం)లో ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ ఎంబీఏ విభాగంలో ఉత్తమ మహిళా విద్యార్థి ఆవార్డుని ప్రతి ఏటా ప్రదానం చేయడానికి నిధి సమకూరినట్లు వి కే ఆర్ కళాశాల అధ్యక్షులు వెంకట్ మొటపర్తి ఆదివారం వెల్లడించారు. మహిళలను విద్యా, వ్యాపార రంగంలో ప్రోత్సహించడానికి ఉత్తమ మహిళా విద్యార్థి అవార్డు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. వీకేఆర్ కళాశాల యాజమాన్యం కమిటీ మాజీ అధ్యక్షురాలు మొటపర్తి రామ చంద్రమ్మ పేరిట అవార్డు ఇస్తామన్నారు. ప్రతి ఏటా ఈ అవార్డు అందిం చేందుకు వీలుగా ఐఐఎంవీ విద్యాలయానికి రూ. 5.25 లక్షలతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేశామన్నారు. తద్వారా వచ్చే ఆదాయం (వడ్డీ)తో ఉత్తమ విద్యార్థిగా ఎంపికైన విద్యార్థినికి మెరిట్ సర్టిఫికెట్, నగదు అందజేస్తామన్నా రు. ఈ మేరకు ఐఐఎం డైరెక్టర్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. మహిళా విద్యార్థులను ఉన్నత చదువుల్లో ప్రోత్సహించడానికి ఎప్పుడూ ముందుంటా మన్నారు. రామచంద్రమ్మ అవార్డు ప్రకటించడం పట్ల వి.కే ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఎంవిఎల్ ప్రసాద్, కార్యదర్శి మురళీకృష్ణ రామచంద్రమ్మ వారసులకు అభినందనలు తెలిపారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999